# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 101 ప్రకాశం, ఆదివారం 11- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## జూద క్రీడలు వద్దు సంప్రదాయ క్రీడలే ముద్దు: జిల్లా ఎస్పీ,



క్రైమ్ కౌంటర్ న్యూస్.. మార్కాపురం జిల్లా.... కోడిపందాలు, జూదాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదు... పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు: మార్కాపురం జిల్లా ఇంచార్జి ఎస్పీ శ్రీ వి.హర్ష వర్ధన్ రాజు, ఐ.పి.ఎస్

కోడి పందెం, జూదం మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 912110 2266 కు తెలియజే యాలి. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖో-ఖోతో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించుకోవాలని, అలాగే పండగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివార్లు తదితర ప్రాంతాల్లో కోడి పందాలు, జూదాలు మరియు గుండాట నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే, ఎవరైనా కోడి పందాలు ఆడినా లేదా వాటిని ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో కోడి పందేలు, జూదాలను కట్టడి చేయడానికి పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోడి పందేలు, పేకాట స్థావరాలను ముందుగానే గుర్తించి డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టాలన్నారు. పోలీసు అధికారులు గ్రామ పెద్దలతో సమావేశాలు నిర్వహించి కోడి పందేలు మరియు ఇతర జూదాలు జరగకుండా చూడాలన్నారు. గతంలో కోడి పందేలు, జూదాల్లో పట్టుబడిన వ్యక్తులను బైండోవర్ చేయాలని సూచించారు. అలాగే, కోడి పందాలకు ఉపయోగించే కత్తులను తయారు చేసే వారు, వాటిని సరఫరా చేసే వారు, పందాలు నిర్వహించేందుకు స్థలాలు కేటాయించే వారిని గ్రామస్థాయిలో గుర్తించి, మంచి ప్రవర్తన కొరకు వారిని కూడా బైండోవర్ చేయాలని ఆదేశించారు. పండగ రోజులలో కోడి పందేలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ , మాట్లాడుతూ, సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి పండగను జరుపుకోవాలని సూచించారు. చట్టవిరుద్ధమైన కోడి పందాలు, జూద క్రీడలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రజల్లో సహృద్భావ వాతావరణాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.

జిల్లాలో ఎక్కడైనా కోడి పందెం, జూదం మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు సమాచారాన్ని అందించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు....



క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా... కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో తొలిసారిగా జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు ఎస్వికేపి కాలేజ్ గ్రౌండ్ ను ఎంపిక చేసిన కలెక్టర్ రాజాబాబు....

## మాదాల మాస్టర్ కు మహా సన్మానం



క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్, విశ్రాంత ఉపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాదాల మాల్యాద్రికు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం శనివారం జరిగింది. ఒంగోలులోని హైవే సిటీ లేఔట్ లో జరిగిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులు ఎన్. వెంకట్రావు, రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు నేతృత్వంలో మాదాల మాల్యాద్రికు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు ఎన్ .వెంకట్రావు మాట్లాడుతూ, జిల్లాలోని 12. నియోజకవర్గాల నుండి 12. మంది విశ్రాంత ఉపాధ్యాయులను ఈరోజు సన్మానించుకోవడం జరిగిందన్నారు. వీరందరూ పదవి విరమణ పొందిన తర్వాత, తెలుగుదేశం పార్టీ పటిష్టతకు, ప్రాభావానికి పునరంకితమయ్యారని, వారి సేవలను గుర్తించి, సన్మానం చేయడం ముదావహమని తెలిపారు.పార్టీకి సేవ చేసే ప్రతి ఒక్కరిని గుర్తించి, గౌరవించడం తెలుగుదేశం అభిమతమని ఆయన అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో నోబెల్ టీచర్స్ అసోసియేషన్ బాధ్యులు, ఎస్. మహేంద్ర, ఎస్. సింహాద్రి, ఎం. బసవేశ్వర రావు. కే. వెంకట్రావు, ఏ. రమేష్, మేడా రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలి!

ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు వలేటివారిపాలెం క్రైమ్ కౌంటర్ ప్రతినిధి, పోకూరి మాల్యాద్రి, మండలంలోని చుండి 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రమును విద్యుత్ శాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ స్టేషన్ లోని ఆయన రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ వీరయ్య , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వివి పాలెం టి మధుబాబు పాల్గొన్నారు.ఆర్ డి ఎస్ ఎస్ స్కీం కింద పోలిలేని చెరువు, కాకర్లపాలెం ,వీరన్నపాలెం, గరకుపాలెం గ్రామాలకు 24 గంటలు కరెంటు ఇచ్చే ందుకు చేసిన పనులను తనిఖీ చేశారు . 11 కేవీ ఫీడర్లు లో ఎక్కువ సార్లు విద్యుత్ అంతరాయం కలుగుతుందని దానివల్ల వినియోగదారులకు డిపార్ట్మెంట్ మీద సాటిస్ ఫ్యాక్టరీ లెవెల్ పడిపోతుందని చెప్పారు. వలేటి వారి పాలెం మండలం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు విద్యుత్ సిబ్బందికి సూచనలను తెలియజేశారు.కరెంటు లైన్ల కింద ఉన్న చెట్లు కొట్టి విద్యుత్ అంతరాయం లేకుండా ప్రజలకు మెరుగైన విద్యుత్తు అందజేయాలని విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు.సబ్ స్టేషన్ హెడ్ క్వార్టర్లలో మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న అన్ని ట్రాన్స్ఫార్మర్లకు ఎయిర్ బ్రేక్ స్విచ్లు పెట్టాలని ఆదేశించారు సిబ్బంది ప్రతి చిన్న పని కి కూడా కరెంటు ఆపడం వలన ఆ ఫీడర్లో ఉన్న విద్యుత్ వినియోగదారులందరికీ విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది అలా జరగకుండా పాడైపోయిన ఏబీ స్విచ్ లు రిపేర్ చేసి ట్రాన్స్ఫార్మర్ వరకు సప్లై ఆపి రిపేర్ చేసుకోవలెను విద్యుత్ సిబ్బంది లైన్ క్లియరెన్స్ తీసుకోవాలిసి వచ్చినప్పుడు




మేనేజ్మెంట్ వారు ఇచ్చినటువంటి ఎల్సీ యాప్ లో మాత్రమే ఆపరేట్ చేయవలెను దానివల్ల వినియోగదారులకు ముందుగానే ఇన్ఫర్మేషన్ సెల్ ఫోన్ కి మెసేజ్ వెళుతుంది ఏపీసీపీడీసీల్ మేనేజమెంట్ వారు నూతనంగా చేపట్టిన విధి విధానాలను తప్పక పాటించాలని విద్యుత్ సిబ్బందికి సూచనలును తెలియచేశారు . ముఖ్యంగా సంక్రాంతి పండుగకు పిల్లలు గాలిపటాలు ఎగరవేసేటప్పుడు కరెంటు స్తంభాలు కు కరెంటు లైన్లకు దూరంగా ఉండి ఎగర వేసుకోవాలని తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని ఆయన చెప్పారు.

## రైతన్నల చెంతకే భూ హక్కు పత్రాలు



క్రైమ్ కౌంటర్ న్యూస్ ....మార్కాపురం జిల్లా...పొదిలి మండలం దొండ్లేరులో రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీ పి. రాజాబాబు ఐఏఎస్. సమగ్ర సర్వేతో శాశ్వత భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రేపటి లోగా జిల్లాలో పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ , స్పష్టం చేశారు....

## అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు! ఆర్టీఓ టివి నాగలక్ష్మి



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, సంక్రాంతి పండుగ జరుపుకునేందుకు దూర ప్రాంతాల నుంచి సొంత ప్రాంతాలకు అధిక సంఖ్యలో ప్రజలు ప్రయాణించడం వలన ఏర్పడే అధిక డిమాండ్ నేపథ్యంలో, ప్రైవేట్ బస్సు యజమానులు అధిక ధరలకు టికెట్స్ అమ్మకుండా తగిన చర్యలనుతీసు కుంటున్నామని రవాణా కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా ఒక ప్రకటనలో తెలియజేశారు.ఇందులో భాగంగా అన్ని జిల్లాల రవాణా శాఖ అధికారులు ఆయా జిల్లాలో ఉన్న ప్రైవేట్ బస్సు యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ నిర్దేశించిన ధరల కంటే 50% మాత్రమే గరిష్ట ధర గా నిర్ణయించి, అంత కంటే ఎక్కువ ధరలకు టికెట్స్ అమ్మే ప్రైవేట్ బస్సు యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ నిర్ణయించింది. ఆర్ టి జి ఎస్ ద్వారా జిల్లాలో గల రవాణా అధికారులు అభి బస్, రెడ్ బస్ వంటి యాప్ ల ద్వారా బస్ ధరలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అధిక ధరలు వసూలు చేసే బస్ యజమానులపై కేసులను నమోదు చేస్తామని తెలియజేశారు. ప్రతీ ప్రైవేట్ బస్సు లోనూ రవాణా శాఖ హెల్ప్ లైన్ నెంబర్ 92816 ఖ 07001 ను డిస్ప్లే చేయాలని బస్ యజమానులను ఆదేశించారు. 10వ తేదీ నుంచి నుండి జనవరి 18 వరకు అన్ని జిల్లాలో గల రవాణా అధికారులు ప్రైవేట్ బస్సుల పై ఎన్ఫోర్స్మెంట్ చేస్తారని రవాణా కమిషనర్ చెప్పడం జరిగిందని కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీ నాగలక్ష్మి తెలియచేశారు.

## ఆటో ప్రమాదంలో గాయపడ్డ తిరుపతమ్మను పరామర్శ ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,మండలం లోని పెద్ద పట్టుపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పామంచి తిరుపతి భార్య తిరుపతమ్మ ప్రమాదవశాత్తు ఆటో ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలయ్యారు.ఘటన అనంతరం ఆమెను వెంటనే నెల్లూరు అపోలో హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి శనివారం హాస్పిటల్‌కు వెళ్లి తిరుపతమ్మను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకొని, అత్యుత్తమ వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు., తిరుపతమ్మ చికిత్సకు అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తామని, కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు,రాష్ట్ర పార్టీ కార్యదర్శి కొండూరు పోలిశెట్టి, కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.


## శతాబ్ది ఉత్సవాలు కార్యక్రమం

### ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



**ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి**,నగరంలో పి.వి.ఆర్. బాలుర మునిసిపల్ ఉన్నత పాఠశాల ఆవరణంలో పాత విద్యార్థులు నిర్వహించు శతాబ్ది ఉత్సవాలు బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ , ఏపీ మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య , ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత , పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య నాయకులు, పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాలకొండ స్వామి ఆదాయము రూ9,43,013/



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** మండలంలోని మాలకొండలో కొలువుతీరి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయముకు రూ9,43,012/, ఆదాయం వచ్చిందని డిసి చంద్రశేఖర్ తెలిపారు. అష్టోత్తరము 6600, కుంకుమార్చన 24,280, వివాహములు 2000, తలనీలాలు 2శీ,600, ఓవన్న పూజలు 2720, ప్రత్యేక దర్శనం 1, 89 ,600, స్థల పురాణము 500, రూమ్ అద్దెలు 26 ,360, కవర్లు 7,8 80, లడ్డు ప్రసాదము 1,67, 660, అన్నదానము 4,74 ,580, విరాళాలు 20,232 ఆదాయం వచ్చిందని ఆయన చెప్పారు.

## శ్రీ ఆదిత్య జూనియర్ కాలేజీలో సంక్రాంతి సంబరాలు

### సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన.. మద్దుల శ్రీనివాసులు (రత్నం విద్యాసంస్థల అధినేత)



**పామూరు, జనవరి 10, క్రైం కౌంటర్** పామూరు పట్టణంలోని శ్రీ ఆదిత్య జూనియర్ కాలేజీలో ముందస్తు సంక్రాంతి సంబరాలు రత్నం విద్యాసంస్థల అధినేత సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యత, తెలుగు సంస్కృతి, సాంప్రదాయాల యొక్క ప్రాముఖ్యతను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసి ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు ను తెలిపారు.అనంతరం విద్యార్థుల ఆటల పోటీలు,రంగవల్లులు, భోగి మంటలు, విద్యార్థుల నృత్యాలు, వంటకాలు ఎంతగానో ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో ఆదిత్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రాగిపాటి నాగరాజు, బెల్లంకొండ డిగ్రీ కాలేజ్ ఇన్చార్జి ప్రిన్సిపల్ షేక్ షరీఫ్ ,ఆదిత్య జూనియర్ కాలేజ్ డైరెక్టర్ ఎన్ మధు నాయుడు , అధ్యాపక అధ్యాపకేత్ర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కావలిలో సంక్రాంతి ముగ్గుల పోటీలు -ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జునరావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి**,క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలను ఆదివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కావలి పట్టణంలోని విడ్స్ కాలేజీ పక్కన ఉన్న శాప్ గ్రౌండ్‌లో ఈ పోటీలు జరగనున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ను కావలి క్రికెట్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమ వివరాలను తెలియజేశారు.సంక్రాంతి సంబరాలను ప్రజలతో కలిసి ఘనంగా నిర్వహించాలనే ఉద్దేశంతో ఈ ముగ్గుల పోటీలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించాలని వారు కోరారు. ఈ కార్యక్రమం ద్వారా సంప్రదాయాలకు ప్రోత్సాహం లభిస్తుందని, ప్రజల్లో సాంస్కృతిక చైతన్యం పెరుగుతుందని తెలిపారు.

## మంత్రిఅనగాని సత్య ప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు ఎమ్మెల్యే ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**రాష్ట్ర రెవిన్యూ స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదినోత్సవ సందర్భంగా రాష్ట్ర మంత్రులు సహచర శాసనసభ్యులతో కలిసి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శనివార విజయవాడలో మర్యాదపూర్వంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.

## గుజరాత్‌లో ప్రధాని మోదీ పర్యటన..

### ఆధ్యాత్మికత, అభివృద్ధి మరియు దౌత్యనీతి మేళవింపు



**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 10** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేటి నుంచి తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలిరోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ నేరుగా ప్రసిద్ధ సోమనాథ్ ఆలయానికి చేరుకుంటారు. ఈ రాత్రి సరిగ్గా 8 గంటలకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొని, ఓంకార మంత్ర పఠనం చేస్తారు. ప్రధాని రాక దృష్ట్యా సోమనాథ్ ఆలయ పరిసరాల్లో ఇప్పటికే భారీ భద్రతను ఏర్పాటు చేశారు.పర్యటనలో రెండో రోజైన రేపు మోదీ అత్యంత కీలకమైన కార్యక్రమాల్లో పాల్గొంటారు. చారిత్రక కాలంలో సోమనాథ్ ఆలయ రక్షణ కోసం ప్రాణాలర్పించిన వీరులకు నివాళులర్పిస్తూ నిర్వహించే 'శౌర్య యాత్ర'లో ఆయన భాగస్వామ్యం అవుతారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన చేసే ప్రసంగంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.అదేవిధంగా రేపు మధ్యాహ్నం కచ్ మరియు సౌరాష్ట్ర ప్రాంతాల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన మెగా ట్రేడ్ షోఅబశ్రీశ్రీను ప్రధాని ప్రారంభిస్తారు. స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ఈ ప్రదర్శనను రూపొందించారు. ఈ ట్రేడ్ షో ద్వారా ఆయా ప్రాంతాల వ్యాపారవేత్తలకు, కళాకారులకు కొత్త అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ కార్యక్రమం అనంతరం ఆయన వివిధ అభివృద్ధి పనులను కూడా సమీక్షించే అవకాశం ఉంది.

పర్యటన చివరి రోజైన జనవరి 12న అంతర్జాతీయ దౌత్య సంబంధాలకు సంబంధించి కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఈ భేటీలో భారత్-జర్మనీ దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ మరియు సాంకేతిక రంగాలలో సహకారంపై కీలక ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. తద్వారా ఈ గుజరాత్ పర్యటన అటు ఆధ్యాత్మికతను, ఇటు దేశాభివృద్ధిని మరియు అంతర్జాతీయ సంబంధాలను ప్రతిబింబించేలా సాగనుంది.

## ఎంపి మాగుంటను కలిసిన జిల్లా టిడిపి అధ్యక్షులు ముక్కు ఉగ్ర



**ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి ,**ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ను మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో ఒంగోలు టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి శనివారం చేశారు.

## డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి సేవలు అభినందనీయం





**పామూరు, జనవరి 10, క్రైం కౌంటర్** "మానవసేవే మాధవ సేవ" అనే విధంగా డాక్టర్ మల్లికార్జున రెడ్డి సేవలు అభినందనీయమని గ్రామ ప్రజలు తెలిపారు. పామూరు పట్టణానికి చెందిన రమణమ్మ మెమోరియల్ మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ మల్లికార్జున రెడ్డి మరియు యువసముద్రం ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి మాధవరెడ్డి లు ప్రతి శనివారం అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పామూరు పట్టణంలో పోలీస్ స్టేషన్ వద్ద డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి , పి మాధవరెడ్డి కుటుంబ సభ్యులు శనివారం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పామూరు పట్టడానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఆహారానికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు అన్న వితరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఇప్పటివరకు వైద్య రంగంలో విశేష సేవలు అందిస్తూ మరియు సామాజిక రంగంలో సేవలు చేస్తున్నటువంటి డాక్టర్ పి మల్లికార్జున రెడ్డిని గ్రామ ప్రజలు అభినందించారు.

## కన్నవారే కాలయములైతే.. చిదిమివేస్తున్న పసిమొగ్గల ప్రాణాలు!

**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 10** కుటుంబం అంటే పిల్లలకు ఒక రక్షణ కవచం. కానీ నేడు ఆ కవచమే కబళించే మృత్యువులా మారుతోంది. కృష్ణా జిల్లాలో కేవలం 45 రోజుల పసికందును ఓ తల్లి నీటిగుంటలో విసిరేసిన ఘటన మానవత్వాన్నే ప్రశ్నిస్తోంది. పేగు తెంచుకుని పుట్టిన బిడ్డ అని కూడా చూడకుండా ఆ తల్లి చేసిన పని విని లోకం విస్తుపోతోంది. పాలు ఇచ్చి పెంచాల్సిన చేతులే కాలయముడి పాశంలా మారి పసి ప్రాణాన్ని గాలిలో కలిపేయడం అత్యంత విచారకరం. మరోవైపు తండ్రుల క్రూరత్వం కూడా తక్కువగా ఏమీ లేదు. నారాయణపేట జిల్లాలో ఇద్దరు అమాయకపు పిల్లలను పొట్టనబెట్టుకున్న ఓ తండ్రి, ఆపై తాను కూడా ఆత్మహత్యకు యత్నించడం గమనార్హం. చిన్నారి ప్రాణాలకు భద్రతగా నిలవాల్సిన తండ్రే కిరాతకుడిగా మారడం వెనుక ఉన్న సామాజిక, మానసిక కారణాలు ఆలోచింపజేస్తున్నాయి. పిల్లలు తమ సొత్తు అని, తమతో పాటే వారి జీవితాలు కూడా ముగిసిపోవాలని భావించే ఇలాంటి ధోరణి సమాజానికి పెను ముప్పుగా మారుతోంది.

రంగారెడ్డి జిల్లాలో జరిగిన తాజా ఘటనలో 11 నెలల పసికందుపై తల్లి విషప్రయోగం చేసి చంపేయడం హృదయ విదారకం. అత్తగారి సూటిపోటి మాటలు, భర్త వేధింపులు లేదా కుటుంబ కలహాలు.. కారణం ఏదైనా కావచ్చు, కానీ వీటికి ఏ పాపం తెలియని పసిబిడ్డలు ఎందుకు బలి కావాలనే ప్రశ్న ఉదయిస్తోంది. తన బాధకు బిడ్డను బలిపశువును చేయడం ఏ రకమైన న్యాయం? తల్లి ప్రేమను మించిన అమృతం లేదనే నమ్మకాన్ని ఇలాంటి ఘటనలు తుడిచిపెట్టేస్తున్నాయి. వరుసగా జరుగుతున్న ఈ ఘోరాలు మనుషుల మధ్య నైతిక విలువలు, సహనం ఏ స్థాయిలో పడిపోతున్నాయో అద్దం పడుతున్నాయి. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు పచ్చని సంసారాలను వల్లకాడుగా మారుస్తున్నాయి. కన్నబిడ్డలను చంపే స్థాయికి తల్లిదండ్రులు వెళ్తున్నారంటే, వారి మానసిక స్థితిని గమనించడంలో చుట్టుపక్కల వారు, సమాజం కూడా విఫలమవుతున్నట్టే లెక్క. కఠినమైన చట్టాలతో పాటు, మానసిక ధైర్యాన్ని ఇచ్చే కౌన్సిలింగ్ కేంద్రాలు ఇలాంటి విపత్తులను అడ్డుకోవడానికి ఎంతో అవసరం.

# సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ వేడుకల్లో పాల్గొన్న ప్రధాని.



**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 10** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం (జనవరి 10, 2026) గుజరాత్‌లోని సోమనాథ్ ఆలయాన్ని సందర్శించార. పురాతన మందిరంలో "సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ వేడుకలకు హాజరైన ప్రధాని మోదీ, ఈ సందర్భంగా నిర్వహించిన ఆచారాలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.వివిధ నేపథ్య ఆకృతులను ఉపయోగించి పరమశివుడు, శివలింగం సంబంధించి పెద్ద చిత్రాలను రూపొందించిన అద్భుతమైన డ్రోన్ ప్రదర్శనను ప్రధాని మోదీ వీక్షించారు. సోమనాథ్ ఆలయం అద్భుతమైన 3ఙ షో సైతం ప్రదర్శించారు.శనివారం, ప్రధానమంత్రి సోమేశ్వర్ మహాదేవ్ మహా ఆరతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ప్రధాని మోదీ ఓంకార్ మంత్రాన్ని జపించారు. ఈ జపం దాదాపు 72 గంటల పాటు కొనసాగింది. సోమనాథ్ ఆలయంలో జరిగిన సామూహిక ఓంకార మంత్ర జపంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. జనవరి 8న ప్రారంభమై, ఆదివారం (జనవరి 11, 2025)న సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ముగియనుంది. చారిత్రాత్మక సోమనాథ్ ఆలయంపై మొదటి దాడి జరిగి 1,000 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ జరుపుకుంటున్నారు. దీని తర్వాత, సోమనాథ్ గాథను ప్రస్తావిస్తూ డ్రోన్ షో నిర్వహించారు. ఈ ప్రదర్శన కోసం మూడు వేల డ్రోన్లను మోహరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు రోజుల గుజరాత్ పర్యటనను శనివారం సోమనాథ్‌లో ప్రారంభించారు. శనివారం సాయంత్రం రాజ్‌కోట్ నుండి హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్న ఆయన అక్కడ రోడ్ షో నిర్వహించారు. ప్రధానిని చూడటానికి రోడ్డుకు ఇరువైపులా జనం బారులు తీరారు. జనవరి 10 నుండి 12 వరకు ప్రధాని మోదీ గుజరాత్‌లో పర్యటిస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియా లో కొన్ని ఫోటోలను పంచుకున్నారు. "మన నాగరికత ధైర్యసాహసాలకు అద్భుతమైన చిహ్నం అయిన సోమనాథ్‌లో ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సందర్శన 1026లో సోమనాథ్ ఆలయంపై జరిగిన మొదటి దాడికి 1,000వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దేశం మొత్తం కలిసి వచ్చిన సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్‌తో సమానంగా ఉంది. ప్రజలకు వారి సాదర స్వాగతం పలికినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను." అంటూ పేర్కొన్నారు.జనవరి 11న, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమనాథ్‌లోని పవిత్ర జ్యోతిర్లింగ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. తన పర్యటన తర్వాత, ఆయన సోమనాథ్‌లోని శౌర్య యాత్రలో పాల్గొంటారు. సుమారు ఒక కిలోమీటరు పొడవున్న ఈ శౌర్య పర్వ యాత్ర సోమనాథ్ పట్టణంలో జరుగుతుంది. ఇది పెద్ద సంఖ్యలో జనసమూహాలను ఆకర్షిస్తుంది. దేశభక్తి, సాంస్కృతిక ఉత్సాహభరితమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. సోమనాథ్ కార్యక్రమం తర్వాత, ప్రధానమంత్రి మోదీ రాజ్‌కోట్‌కు వెళతారు. అక్కడ ఆయన ప్రాంతీయ చైతన్య శిఖరాగ్ర సమావేశాన్ని ప్రారంభిస్తారు. ఈ శిఖరాగ్ర సమావేశం పరిశ్రమ, పెట్టుబడి, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై దృష్టి పెడుతుంది.ఆ తర్వాత జనవరి 12న ప్రధానమంత్రి మోదీ జర్మన్ ఛాన్సలర్‌తో సమావేశమవుతారు. ఈ సమావేశంలో ద్వైపాక్షిక సంబంధాలు, సహకారం, వివిధ అంశాలపై చర్చించనున్నారు. ప్రధాని మోదీ -- ఛాన్సలర్ మెర్జ్ వ్యాపార, పరిశ్రమ నాయకులతో కూడా సమావేశమై ప్రాంతీయ, ప్రపంచ ప్రాముఖ్యత కలిగిన అంశాలపై అభిప్రాయాలను మార్పిడి చేసుకుంటారని సమాచారం. ఆ తర్వాత రెండు దేశాల నాయకులు సంయుక్తంగా అహ్మదాబాద్ నదీతీరంలో అంతర్జాతీయ గాలిపటాల ఉత్సవాన్ని ప్రారంభిస్తారు. ఇది భారతదేశ సంస్కృతి, ప్రపంచ స్నేహాన్ని ప్రదర్శిస్తుంది. ఆ తర్వాత ఇద్దరు నాయకులు అహ్మదాబాద్‌లోని సబర్మతి నది ఒడ్డున జరిగే గాలిపటాల ఉత్సవంలో పాల్గొంటారు. ఆ తర్వాత వారు సబర్మతి ఆశ్రమాన్ని సందర్శిస్తారు. సబర్మతి ఆశ్రమం తర్వాత, ప్రధాని మోదీ అహ్మదాబాద్ పాత హైకోర్టు స్టేషన్ నుండి గాంధీనగర్ మహాత్మా మందిర్ వరకు మెట్రోలో ప్రయాణించి, సచివాలయం నుండి మహాత్మా మందిర్ వరకు కొత్తగా నిర్మించిన మెట్రో విభాగాన్ని ప్రారంభిస్తారు.

# కరూర్ సభలో తొక్కిసలాట ఘటనపై నటుడు విజయ్‌కు సమన్లు జారీ

**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 10** తమిళ సినీ నటుడు, రాజకీయ నేత విజయ్ చుట్టూ కరూర్ తొక్కిసలాట కేసులో ఉచ్చు బిగుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఈ నెలఅబశ్రీశ్రీ 12న ఢిల్లీలోని తమ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని కేంద్ర దర్యాప్తు సంస్థ ఆయనకు సమన్లు జారీ చేసింది. గతేడాది జరిగిన ఈ దుర్ఘటనలో 41 మంది మృతి చెందిన నేపథ్యంలో సీబీఐ దర్యాప్తును వేగవంతం చేసింది.ఈ కేసులో భాగంగా విజయ్ ఎన్నికల ప్రచారానికి ఉపయోగించిన బస్సును కూడా సీబీఐ అధికారులు తాజాగా స్వాధీనం చేసుకున్నారు. సభ జరిగిన రోజు వాహనం ప్రయాణ వివరాలు, అనుమతులు, సమయపాలన వంటి అంశాలను నిర్ధారించుకునేందుకు వాహనాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. బస్సు డ్రైవర్‌ను కూడా ప్రశ్నించి వివరాలు సేకరిస్తున్నారు.గతేడాది సెప్టెంబర్ 27న కరూర్‌లో విజయ్ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' నిర్వహించిన బహిరంగ సభలో అపశ్రుతి చోటుచేసుకుంది. భారీగా జనం తరలిరావడం, జన నియంత్రణ ఏర్పాట్లలో వైఫల్యం కారణంగా తీవ్ర తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. నిష్పక్షపాత విచారణ కోసం ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి బదిలీ చేసింది.అప్పటి నుంచి దర్యాప్తు ముమ్మరం చేసిన సీబీఐ, నవంబర్ 25న పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, ఇతర ముఖ్య నేతలను విచారించింది. డిసెంబర్ 4న కరూర్ జిల్లా కలెక్టర్ తంగవేలంను కూడా రెండు గంటల పాటు ప్రశ్నించి, సభకు ఇచ్చిన అనుమతులపై ఆరా తీసింది. ఇప్పుడు నేరుగా విజయ్‌ను విచారించడం ద్వారా సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై కీలక సమాచారం రాబట్టి, బాధ్యులను గుర్తించాలని సీబీఐ భావిస్తోంది.

# కోడిపందాలు, జూదాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను సహించేది లేదు

## పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు : ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్ష వర్ధన్ రాజు


**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి**,జూద క్రీడలు వద్దు - సంప్రదాయ క్రీడలే ముద్దు అని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు.కోడి పందెం, జూదం ఇతర అసాంఘిక కార్యక్రమాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112కు లేదా పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు తెలియజేయాలన్నారు.సంక్రాంతి పండుగ నేపథ్యంలో సాంప్రదాయ క్రీడలైన కబడ్డీ, ఖో-ఖోతో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, ఫుట్‌బాల్, క్రికెట్ వంటి క్రీడలను నిర్వహించుకోవాలని, పండగలను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

జిల్లాలోని పట్టణాలు, గ్రామాలు, శివార్లు తదితర ప్రాంతాల్లో కోడి పందాలు, జూదాలు గుండాట నిర్వహించడం నిషేధమని జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే, ఎవరైనా కోడి పందాలు ఆడినా లేదా వాటిని ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో కోడి పందేలు, జూదాలను కట్టడి చేయడానికి పోలీసు అధికారులు చట్టపరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. కోడి పందేలు, పేకాట స్థావరాలను ముందుగానే గుర్తించి డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టాలన్నారు. పోలీసు అధికారులు గ్రామ పెద్దలతో సమావేశాలు నిర్వహించి కోడి పందేలు ఇతర జూదాలు జరగకుండా చూడాలన్నారు. గతంలో కోడి పందేలు, జూదాల్లో పట్టుబడిన వ్యక్తులను బైండోవర్ చేయాలని సూచించారు. కోడి పందాలకు ఉపయోగించే కత్తులను తయారు చేసే వారు, వాటిని సరఫరా చేసే వారు, పందాలు నిర్వహించేందుకు స్థలాలు కేటాయించే వారిని గ్రామస్థాయిలో గుర్తించి, మంచి ప్రవర్తన కొరకు వారిని కూడా బైండోవర్ చేయాలని ఆదేశించారు. పండగ రోజులలో కోడి పందేలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంప్రదాయ క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి సంక్రాంతి పండగను జరుపుకోవాలని సూచించారు. చట్టవిరుద్ధమైన కోడి పందాలు, జూద క్రీడలు నిర్వహిస్తే



చర్యలను తీసుకుంటామని హెచ్చరించారు. సాంప్రదాయ సంక్రాంతి క్రీడా పోటీలు ప్రజల్లో సహృద్భావ వాతావరణాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా కోడి పందెం, జూదం ఇతర అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112కు, పోలీసు వాట్సాప్ నంబర్ 9121102266కు సమాచారాన్ని అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు.

# వ్లాదిమిర్ పుతిన్ అరెస్ట్‌కు ఆదేశిస్తారా,,,? ట్రంప్ సమాధానం ఇదే





**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 10**వెనుజులాపై వైమానిక దాడులు చేపట్టి, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను అదుపులోకి తీసుకున్న తర్వాత అమెరికా, రష్యా మధ్య సంబంధాలపై స్పష్టత వస్తోంది. ఈ అరెస్ట్‌పై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొడిమిర్ జెలెన్స్కీ 'బలవంతుడిదే రాజ్యం' అన్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు అమెరికా చేతిలో ఇలాంటిదే జరుగుతుందని జెలెన్స్కీ జోస్యం చెప్పారు. అయితే, ట్రంప్ మాత్రం పుతిన్‌ను అరెస్టు చేయడం "అవసరం లేదు" అని, కానీ ఆయనతో తనకున్న సంబంధంపై "చాలా నిరాశగా" ఉన్నానని పేర్కొనడం గమనార్హం. పుతిన్‌పై అంతర్జాతీయ క్రిమినల్ కోర్ట్ యుద్ధ నేరాలకు సంబంధించి అరెస్టు వారెంట్ జారీ చేసింది. మదురో అరెస్టు, అమెరికా మిత్రదేశాలకు, ముఖ్యంగా 2022 నుంచి రష్యా దాడులను ఎదుర్కొంటున్న ఉక్రెయిన్‌కు ధైర్యాన్నిచ్చింది. కీవ్‌ను రష్యా ఆక్రమణ నుంచి కాపాడుకుంటూనే ఉంది. మదురో అరెస్టుపై జెలెన్స్కీ స్పందిస్తూ.. 'ఒక నియంతను ఇలాగే చూడాలంటే, అమెరికాకు ఏం చేయాలో తెలుసు' అని పరోక్షంగా పుతిన్‌ను ఉద్దేశించి అన్నారు. ఈ క్రమంలో ఉక్రెయిన్ అధ్యక్షుడి వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ పుతిన్‌ను అరెస్టు చేసే మిషన్ గురించి ఎప్పుడైనా ఆదేశిస్తారా అని తాజాగా మీడియా ప్రశ్నించగా.. 'అది అవసరం లేదు అనుకుంటున్నాను' అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బదులిచ్చారు. 'నేను ఎనిమిది యుద్ధాలను పరిష్కరించాను. ఇది మధ్యస్థంగా లేదా సులభమైన వాటిలో ఒకటిగా ఉంటుందని అనుకున్నాను' అని ట్రంప్ విలేకరులతో అన్నారు. "గత నెలలో వారు 31,000 మందిని కోల్పోయారు. వీరిలో చాలా మంది రష్యా సైనికులే. రష్యా ఆర్థిక వ్యవస్థ బాగా లేదు. నేను దీనిని పరిష్కరిస్తాననే నమ్మకంతో ఉన్నాను.. త్వరగా చేసి ఉంటే బాగుండేది, ఎందుకంటే చాలా మంది చనిపోతున్నారు, ఎక్కువగా సైనికులే' అని ట్రంప్ అన్నారు. గతవారం వెనుజులా రాజధాని కారకాస్‌లో అర్ధరాత్రి దాటిన తర్వాత అమెరికా మెరుపు దాడులు చేపట్టింది. వెనిజులా అధ్యక్షుడు మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్ తమ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అమెరికా యుద్ధ విమానాలు నగరంపై వైమానిక దాడులు ప్రారంభించాయి. ఆ తర్వాత అమెరికాకు చెందిన అత్యంత రహస్యమైన డెల్టా ఫోర్స్ సైనికులు మదురోను అదుపులోకి తీసుకుని, అమెరికా సైనిక స్థావరానికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి యూఎస్ఎస్ జిమా అనే భారీ యుద్ధ నౌకలో న్యూయార్క్‌కు తరలించారు. ఈ పరిణామాలు అంతర్జాతీయంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. వెనుజులాతోనే ముగియదని, తమ దేశానికి డ్రగ్స్ పంపుతోన్న కొలంబియా, మెక్సికోలకు ఇదే గతి పడుతుందని ట్రంప్ హెచ్చరించారు.

# దీదీ వరుస విజయాల వెనుక ప్రతీక్ జైన్..

## ఐ-ప్యాక్ మ్యాజిక్‌తో తిరుగులేని శక్తిగా టీఎంసీ

**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 10** అసెంబ్లీ ఎన్నికలకు పశ్చిమ బెంగాల్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. రాజకీయ వ్యూహకర్త సంస్థ అయిన ఐ ప్యాక్ ఆఫీస్‌లో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సోదాలు చేయడం.. ఆ విషయం తెలిసి తృణముల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అక్కడికి చేరుకుని.. అక్కడ కీలక డాక్యుమెంట్లు, ఫోన్ బయటికి తీసుకువచ్చి.. కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాలపై సంచలన ఆరోపణలు చేశారు. ఇప్పుడు ఈ వ్యవహారం బెంగాల్ ఎన్నికల వేళ పెను దుమారం రేపుతోంది. ఈ నేపథ్యంలోనే గత కొన్నేళ్లుగా టీఎంసీ విజయంలో కీలక పాత్ర పోషిస్తున్న ఐ ప్యాక్ సంస్థ ప్రతీక్ జైన్ నాయకత్వంలో దూసుకెళ్తోంది. బెంగాల్‌లో గత 6 ఏళ్లుగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీతో కలిసి ఐ ప్యాక్ సంస్థ పనిచేస్తోంది. టీఎంసీ సాధిస్తున్న వరుస విజయాల వెనుక ఐ ప్యాక్ పోషిస్తున్న పాత్ర అత్యంత కీలకంగా మారింది. 2021 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు ఆ పార్టీ సాధించిన అద్భుతమైన స్ట్రైక్ రేట్ వెనుక టెక్నాలజీ, డేటా మైనింగ్, క్షేత్రస్థాయి పరిశోధనల సమ్మేళనం ఉంది. ప్రశాంత్ కిషోర్ ఐ ప్యాక్ నుంచి నిష్క్రమించిన తర్వాత కూడా ప్రతీక్ జైన్ నేతృత్వంలో ఆ సంస్థ తృణమూల్ వ్యూహాలకు పదును పెడుతోంది.

పునాది వేసిన 'దీదీ కే బోలో'

2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పుంజుకోవడంతో బెంగాల్‌లో టీఎంసీ పార్టీ ఆత్మరక్షణలో పడింది. ఆ సమయంలోనే మమతా బెనర్జీ ఐ ప్యాక్‌తో ఒప్పందం చేసుకున్నారు. కేవలం ఒక ఫిర్యాదుల విభాగంలా కనిపించిన 'దీదీ కే బోలో' కార్యక్రమం ద్వారా ప్రజల అసలు సమస్యలను ఐ ప్యాక్ సంస్థ గుర్తించింది. ఈ డేటా ఆధారంగానే 'లక్ష్మీర్ భండార్ణ, 'దువారే సర్కార్ణ వంటి సంక్షేమ పథకాలు.. బెంగాల్‌లో పురుడుపోసుకున్నాయి. ఇవి మహిళా ఓటర్లను టీఎంసీ పార్టీకి దగ్గర చేయడంలో సానుకూల ప్రభావం చూపాయి.

టీఎంసీకి నీడలా ఉండి నడిపిస్తున్న ప్రతీక్ జైన్ 2021 తర్వాత ప్రశాంత్ కిషోర్





ప్రత్యక్ష రాజకీయాల కోసం బిహార్ వెళ్లడంతో.. ఐ ప్యాక్ సహ వ్యవస్థాపకుడు ప్రతీక్ జైన్ పశ్చిమ బెంగాల్ బాధ్యతలను చేపట్టారు. ఐఐటీ బాంబే గ్రాడ్యుయేట్ అయిన ప్రతీక్ జైన్.. ప్రశాంత్ కిశోర్ లాగా వెలుగులోకి రాకుండా తెరవెనుక ఉండి పనిచేయడానికి ఇష్టపడతారు. బెంగాల్ భౌగోళిక రాజకీయాలపై ఆయనకు ఉన్న పట్టు.. డేటా ఆధారంగా తీసుకునే నిర్ణయాలు మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీల పూర్తి నమ్మకాన్ని గెలుచుకున్నాయి. 2024 ఎన్నికల్లో టీఎంసీ సాధించిన విజయం ప్రతీక్ జైన్ నాయకత్వానికి పెద్ద నిదర్శనంగా నిలిచింది.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఓటమి తర్వాత.. భారీ స్థాయిలో ఓట్ల తొలగింపు అనే అంశాన్ని ఐ ప్యాక్ సంస్థ గుర్తించింది. దీన్ని అధిగమించేందుకు పశ్చిమ బెంగాల్‌లో ముందస్తుగానే వ్యూహాలు సిద్ధం చేశారు. బూత్ స్థాయి ఏజెంట్ల (బీఎల్‌ఏ) జాబితాను సిద్ధం చేయడం.. 'దీదీర్ దూత్ణ యాప్‌ను అప్‌డేట్ చేయడం ద్వారా ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో తృణమూల్ పార్టీ పైచేయి సాధించేలా ప్రతీక్ జైన్ టీమ్ పక్కా ప్రణాళికలు వేసింది. దీనివల్ల ఏ ఎన్నిక వచ్చినా ఎదుర్కోవడానికి ఇప్పుడు టీఎంసీ.. టెక్నికల్‌గా రెడీ అయి ఉంది.

# ఎంఆర్వోనే చంపాలని,,,,రోడ్డుపై ఇసుక పోసి ప్లాన్

**క్రైం కౌంటర్ న్యూస్ , జనవరి 10** మధ్యప్రదేశ్‌లోని షాడోల్ జిల్లాలో ఇసుక మాఫియా రెచ్చిపోయింది. అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోబోయిన నాయబ్ తహశీల్దార్ శని ద్వివేదిపై ట్రాక్టర్‌తో హత్యాయత్నం చేశారు. బేవహరి ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తుండగా, నిందితులు అధికారుల వాహనాన్ని బలంగా ఢీకొట్టి పరారయ్యేందుకు ప్రయత్నించారు. వెంబడించిన పోలీసుల వాహనాలు బోల్తా పడాలనే ఉద్దేశంతో రోడ్డుపై ఇసుకను పారబోస్తూ దారుణానికి ఒడిగట్టారు. పోలీసులు చాకచక్యంగా నిందితులను పట్టుకోగా, ట్రాక్టర్ యజమాని కుమారుడు అధికారులను బహిరంగంగా చంపేస్తామని బెదిరించడం సంచలనం సృష్టించింది. గతంలో ఇక్కడ అధికారులను తొక్కించి చంపిన ఘటనలు ఉండటంతో, తాజా ఘటనపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సినిమా




## తాత చనిపోయే ముందు చివరిగా నాతో ఏం మాట్లాడారంటే..?

గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో.. జూనియర్ ఎన్టీఆర్ తన తాత, దివంగత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావును తొలిసారి కలిసిన సందర్భం, ఆ తర్వాత వారి మధ్య ఏర్పడిన సన్నిహిత అనుబంధం, ఎన్టీఆర్ చివరి మాటలు తన జీవితాన్ని ఎలా ప్రభావితం చేశాయో వివరించారు. జూనియర్ ఎన్టీఆర్ తాను చిన్నతనంలో సీనియర్ ఎన్టీఆర్‌ను కలవడానికి వెళ్లినప్పుడు ఆ వాతావరణం ఆధ్యాత్మికతతో నిండి ఉందని తెలిపారు. ఒక గదిలోకి తొంగి చూడగా, కాషాయ వస్త్రాల్లో ఆ మహానుభావుడు కింద కూర్చుని కనిపించారని, “రండి” అని పిలవగానే పూనకం వచ్చినట్లుగా వెళ్లి ఆయన ముందు కూర్చున్నానని జూనియర్ ఎన్టీఆర్ చెప్పారు. అప్పుడు సీనియర్ ఎన్టీఆర్ “వాట్ ఈజ్ యువర్ నేమ్?” అని అడగగా, తాను “మై నేమ్ ఈజ్ తారక్ రాము అని బదులిచ్చానని పేర్కొన్నారు. తన నాయనమ్మ బసవరామతారకం పేరుతో కలిసి వస్తుందని తారక్ రామ్ అని పెట్టారని వివరించారు. అప్పుడు సీనియర్ ఎన్టీఆర్ హరికృష్ణను పిలిచి, “అబ్బాయి పేరు నందమూరి తారక రామారావు కింద మార్చండి” అని సూచించారని గుర్తుచేసుకున్నారు. ఆ పేరు మార్పుతోనే తన జీవితంలో ఒక కొత్త అధ్యాయం మొదలైందని ఆయన అన్నారు. ఆ రోజు నుంచి సీనియర్ ఎన్టీఆర్ తనను వదల్లేదని, దాదాపు ఒక సంవత్సరం పాటు ఆయనతోనే గడిపానని జూనియర్ ఎన్టీఆర్ తెలిపారు. ఉదయాన్నే నాలుగు గంటలకు సీనియర్ ఎన్టీఆర్ వద్దకు వెళ్లి, ఆయనతో బ్రేక్‌ఫాస్ట్, లంచ్ చేస్తూ, ఎప్పుడు ఇంటికి తిరిగి వస్తానో తెలిసేది కాదని చెప్పారు. సీనియర్ ఎన్టీఆర్ తనను ఒక బంగారంలా, అమూల్యమైన రత్నంలా చూసుకున్నారని.. ఆ సమయంలో ఆయనతో ప్రత్యేక అనుబంధం ఉండేదని ఆయన పంచుకున్నారు. ఆయనతో గడిపిన ప్రతి క్షణంలోనూ తామిద్దరమే ఉన్నామని, మూడో వ్యక్తి లేడని జూనియర్ ఎన్టీఆర్ అన్నారు.

సీనియర్ ఎన్టీఆర్ తనను బ్రహ్మర్షి విశ్వామిత్ర హిందీ వెర్షన్ షూటింగ్‌కు తీసుకెళ్లి, అందులో భరతుడిగా వేషం వేయించారని జూనియర్ ఎన్టీఆర్ పేర్కొన్నారు. ఆయన దర్శకత్వంలో నటించే అవకాశం దక్కడం తన అదృష్టంగా భావించానని చెప్పారు. షూటింగ్ సమయంలో సీనియర్ ఎన్టీఆర్ శాఖాహారం మాత్రమే తీసుకునేవారని, రాత్రి 7 గంటలకల్లా పడుకునేవారని తెలిపారు. అయితే, తాను మాంసాహారం అలవాటు ఉన్నందున, తన తల్లి రోజు మాంసాహార భోజనం పంపేవారని, దానిని తినడానికి రాత్రి ఎనిమిదిన్నరకు ఆయన పక్కన పడుకున్న తనను లేపేవారని వివరించారు. ఉదయాన్నే సీనియర్ ఎన్టీఆర్‌కు మసాజ్ చేసే వ్యక్తి, తర్వాత తనకూ మసాజ్ చేసి, మీగడతో స్నానం చేయించేవారని గుర్తుచేసుకున్నారు. తర్వాత, సీనియర్ ఎన్టీఆర్ తన తల్లిని పిలిపించి, ఆమె చేతి వంట రుచి చూసిన తర్వాత, రోజు ఆమె చేత క్యారేజీ తెప్పించుకునేవారని జూనియర్ ఎన్టీఆర్ తెలిపారు.

సీనియర్ ఎన్టీఆర్ చివరి రోజుల్లో తన తల్లిని పిలిపించి.. “ఇంత కాలం దూరమున్నాము, దాని గురించి పట్టించుకోకండి. నా వంశోద్ధారకుడు నీ కడుపున పుట్టాడు. నా అంతడి వాడిగా అతన్ని తీర్చిదిద్దడంలో నీ వంతు బాధ్యత నువ్వు నిర్వర్తించు అమ్మ, నా వంతు బాధ్యత నేను నిర్వర్తిస్తాను” అని అన్నారని జూనియర్ ఎన్టీఆర్ వివరించారు.





## ఓరీ దేవుడో వీళ్లకు జామకాయ వెరీ డేంజర్..!

జామపండులో విటమిన్ సి, డైటరీ ఫైబర్, పొటాషియంతో పాటు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. దీని వలన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది, జీర్ణశక్తి కూడా పెరుగుతుంది. జామపండులో నారింజ పండుకంటే అధికంగా విటమిన్ సి ఉంటుంది. దీని వలన ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గుతుంది, ఇమ్యూనిటీ పెరుగుతుంది. జామపండులో ఎన్నో పోషకాలు ఉన్నప్పటికీ కొందరు వీటిని తినకపోవడం మంచిది. దీని వలన వారిలో పలు ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది.

కడుపు ఉబ్బరంతో బాధపడే వారు జామకాయలు తినకపోవడం మంచిది. ఇందులో ఫ్రక్టోజ్, విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వలన కడుపు ఉబ్బరం పెరిగే అవకాశం ఉంది. గ్లైసిమిక్ ఇండెక్స్ గ్లూకోజ్‌లో తక్కువగా ఉండటం వలన డయాబెటిస్ రోగులు వీటిని తినవచ్చని చెబుతుంటారు. అయితే డయాబెటిస్‌తో బాధపడేవారు ఎక్కువ మోతాదులో జామకాయలు తినకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. జామకాయలో కరిగే ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. దీని వలన జీర్ణశక్తి పెరుగుతుంది, మలబద్ధకం తగ్గుతుంది. ఇర్రిటేబుల్ బౌల్ సింద్రోమ్ (×దీూ) సమస్యతో బాధపడేవారు జామకాయలు తినకపోవడం మంచిది. జామపండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాలు శరీరం నుండి అదనపు పొటాషియంను సులభంగా తొలగిస్తాయి. కానీ మూత్రపిండాల పనితీరు బలహీనంగా ఉన్నవారికి లేదా మూత్రపిండాల డయాలసిస్‌లో ఉన్నవారికి, అదనపు పొటాషియం హానికరం కావచ్చు. అలాంటి సందర్భాలలో, జామపండ్లను పరిమిత పరిమాణంలో తినడం లేదా వాటిని పూర్తిగా నివారించడం మంచిది.

అలాగే, జామకాయ గట్టిగా ఉంటుంది. కాబట్టి, పచ్చి జామకాయను నమలడం వల్ల దంతాలపై ఒత్తిడి పెరుగుతుంది. బలహీనమైన దంతాలు, దంత సమస్యలు లేదా చిగుళ్ల సమస్యలు ఉన్నవారు జామకాయను నమలేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. జామకాయ గింజలు దంతాలలో కూడా పేరుకుపోయి అసౌకర్యాన్ని కలిగిస్తాయి. అలాగే, కొంతమందికి జామపండు అలెర్జీ ఉండవచ్చు. దురద, దద్దుర్లు, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే, వెంటనే జామ తినడం మానేసి వైద్యుడిని సంప్రదించండి. జామపండు శరీరాన్ని చల్లబరుస్తుంది. కాబట్టి, మీకు జలుబు లేదా గొంతు నొప్పి ఉంటే జామ తినడం మానుకోవాలి. ఇది పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు.



## మొలకలా మజాకా..?

ఒక్క మాటలో చెప్పాలంటే, మొలకలు పోషకాలకు నిలయాలు. అవి అన్ని అవసరమైన పోషకాలతో నిండి ఉంటాయి. ఉదయం మొలకలు తినడం మీ రోజును ప్రారంభించడానికి ఆరోగ్యకరమైన మార్గాలలో ఒకటిగా పరిగణిస్తారు. వాటిలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి.ప్రకారం , మొలకలలో విటమిన్ సి, విటమిన్ ఎ, బి-కాంప్లెక్స్ విటమిన్లు, ఫోలిక్ యాసిడ్, ఐరన్, కాల్షియం, పొటాషియం, అధిక ఫైబర్ ఉంటాయి. మొలకెత్తిన గింజలు రోజు ఉదయాన్నే తీసుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ప్లాంట్ బేస్డ్ ప్రోటీన్, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఉదయాన్నే మొలకెత్తిన గింజలు తినడం వలన ఆకలి నియంత్రణలో ఉంటుంది. మొలకెత్తిన గింజల్లో విటమిన్స్, మినరల్స్ మరియు యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. దీని వలన ఎనర్జీగా ఉంటారు, ఇమ్యూనిటీ పెరుగుతుంది. జీర్ణశక్తి పెరిగి, గట్ హెల్త్ కూడా మెరుగవుతుంది.

ఉదయాన్నే మొలకెత్తిన గింజలు తినడం వలన కడుపు తేలికగా అనిపిస్తుంది, ఆకలి నియంత్రణలో ఉంటుంది. వాటిలో ఉండే ఫైబర్ కంటెంట్ ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. బరువు నిర్వహణకు సహాయపడుతుంది. ఇది పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది. ఉబ్బరం లేదా అజీర్ణాన్ని తగ్గిస్తుంది. మొలకెత్తిన గింజల్లో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వలన రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి.అంతేకాదు..ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడం ద్వారా, మొలకలు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేయడంలో సహాయపడతాయి. మీ చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి. మొలకలలోని సల్ఫోరాఫేన్ వంటి యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడం ద్వారా కొన్ని రకాల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తాయని తేలింది. మొలకలు తినడం వల్ల రోగనిరోధక శక్తి కూడా బలపడుతుంది. మీ శరీరం ఇన్ఫెక్షన్లు, వ్యాధులతో మరింత సమర్థవంతంగా పోరాడటానికి వీలు కల్పిస్తుంది. మొలకలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. మొలకలలోని విటమిన్లు, ఖనిజాలు జీవక్రియను పెంచడంలో సహాయపడతాయి. శరీరం కేలరీలను మరింత సమర్థవంతంగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది.

## 50 బంతుల్లోనే 96 పరుగులు..

అండర్-19 వరల్డ్ కప్ 2026 ప్రారంభానికి ముందే టీమిండియా కుర్రాళ్లు మైదానంలో నిప్పులు చెరుగుతున్నారు. ముఖ్యంగా 14 ఏళ్ల టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షిస్తున్నాడు. జనవరి 15 నుంచి జింబాబ్వే, నమీబియా వేదికలుగా మెగా టోర్నీ మొదలుకానుండగా, శనివారం (జనవరి 10) జరిగిన వార్మప్ మ్యాచ్‌లో వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. స్కాట్లాండ్ బౌలర్లను ఉతికి ఆరేస్తూ టీమిండియా పవరేంటో చూపించాడు. సెంచరీకి కేవలం ఒకే ఒక్క షాట్ దూరంలో అవుట్ అయి అభిమానుల మనసు ముక్కలు చేసినా, అతను ఆడిన ఇన్నింగ్స్ మాత్రం అద్భుతం.స్కాట్లాండ్‌తో జరిగిన ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్ ఎవరు అన్నది చూడకుండా బంతి దొరికితే చాలు బౌండరీ అవతలికి పంపడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. కేవలం 27 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్న వైభవ్, ఆ తర్వాత మరింత ఉగ్రరూపం దాల్చాడు. మైదానం నలుమూలలా 9 ఫోర్లు, 7 భారీ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. కేవలం 50 బంతుల్లోనే 96 పరుగులు సాధించి సెంచరీకి చేరువయ్యాడు. కానీ దురదృష్టవశాత్తూ మరో నాలుగు పరుగులు చేస్తే వంద మార్కు చేరుకుంటాడనగా అవుట్ అయ్యాడు. కేవలం ఒకే ఒక ఫోర్ కొట్టి ఉంటే వరల్డ్ కప్ ముందు వైభవ్ ఖాతాలో మరో సెంచరీ చేరేది.

వైభవ్ సూర్యవంశీకి ఇది వరుసగా మూడో 50 ప్లస్ స్కోరు కావడం విశేషం. ఇటీవల సౌతాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో 68 పరుగులు, 127 పరుగులతో చెలరేగిన వైభవ్, ఇప్పుడు స్కాట్లాండ్‌పై 96 పరుగులు చేసి హ్యాట్రిక్ సాధించాడు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి అగ్రశ్రేణి జట్ల బౌలర్లనే భయపెట్టిన ఈ 14 ఏళ్ల ఎడమచేతి వాటం బ్యాటర్, ఇప్పుడు వరల్డ్ కప్‌లో భారత్ తరపున అత్యంత కీలక ఆటగాడిగా మారబోతున్నాడు. జనవరి 15న అమెరికాతో జరగబోయే తొలి మ్యాచ్‌లో కూడా వైభవ్ ఇదే తరహాలో విధ్వంసం సృష్టించాలని అభిమానులు కోరుకుంటున్నారు.

ఈ మ్యాచ్ ద్వారా గాయాల నుంచి కోలుకున్న టీమ్ కెప్టెన్ ఆయుష్ మ్హాత్రే, వైస్ కెప్టెన్ విహాన్ మల్హోత్రా జట్టులోకి తిరిగి వచ్చారు. దక్షిణాఫ్రికా సిరీస్‌కు దూరమైన వీరు, వార్మప్ మ్యాచ్‌లో మంచి టచ్‌లో కనిపించారు. కెప్టెన్ ఆయుష్ 19 బంతుల్లో 22 పరుగులు చేసి వేగంగా ఇన్నింగ్స్ మొదలుపెట్టగా, వైస్ కెప్టెన్ విహాన్ మల్హోత్రా నిలకడగా ఆడి 77 పరుగులతో ఆకట్టుకున్నాడు. వైభవ్ మరియు విహాన్ జోడీ రాణించడంతో స్కాట్లాండ్ ముందు టీమిండియా భారీ స్కోరును ఉంచగలిగింది. ఈ కుర్రాళ్ల ఫామ్ చూస్తుంటే 2026 అండర్-19 వరల్డ్ కప్ భారత్ ఖాతాలోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.




## 30 బంతుల్లోనే ప్రత్యర్థులకు చుక్కలు

మహిళా క్రికెట్ ప్రపంచంలో ఒక కొత్త స్టార్ ఉదయించింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండో మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌తో జరిగిన పోరులో గుజరాత్ జెయింట్స్ యువ సంచలనం అనుష్క శర్మ తన బ్యాట్‌తో గర్జించింది. తొలి మ్యాచ్‌లోనే ఏమాత్రం బెదురు లేకుండా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన ఈ 22 ఏళ్ల కుట్టి, స్టేడియాన్ని హోరెత్తించింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూపీ వారియర్స్ నిర్ణయం తప్పని నిరూపిస్తూ, గుజరాత్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. ముఖ్యంగా అనుష్క శర్మ ఇన్నింగ్స్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈ ఆల్‌రౌండర్, మూడో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి గ్రౌండ్ నలుమూలలా షాట్లు ఆడింది. కేవలం 30 బంతుల్లోనే 44 పరుగులు సాధించి డెబ్యూ మ్యాచ్‌ను చిరస్మరణీయం చేసుకుంది. ఇందులో ఏకంగా 7 ఫోర్లు ఉన్నాయి. ఆమె స్ట్రైక్ రేట్ 146.66గా ఉండటం విశేషం. స్టార్ ప్లేయర్ యాష్ గార్డ్‌నర్‌తో కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 103 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, గుజరాత్ జట్టు స్కోరును 200 దాటించడంలో కీలక పాత్ర పోషించింది. అనుష్క మెరుపు ఇన్నింగ్స్ పుణ్యమా అని గుజరాత్ జెయింట్స్ నిర్ణీత ఓవర్లలో 207 పరుగుల భారీ స్కోరు సాధించింది.మెగా వేలంలో అనుష్క శర్మ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. చివరికి 45 లక్షల రూపాయలకు గుజరాత్ జెయింట్స్ ఆమెను సొంతం చేసుకుంది. తన బేస్ ప్రైస్ కంటే 4.5 రెట్లు ఎక్కువ ధర పలికిన అనుష్క, తనపై యాజమాన్యం పెట్టుకున్న నమ్మకాన్ని మొదటి మ్యాచ్‌లోనే నిలబెట్టుకుంది. అండర్-19 లెవల్ నుంచే తన ఆటతీరుతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈమె, ఇప్పుడు పెద్దల లీగ్‌లోనూ తన సత్తా చాటుతోంది. అనుష్క శర్మ కేవలం డబ్ల్యూపీఎల్‌లో మాత్రమే కాదు.. దేశవాళీ క్రికెట్‌లోనూ అదరగొడుతోంది. ఇటీవల జరిగిన సీనియర్ మహిళల ఇంటర్ జోనల్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ తరపున ఆడి 155 పరుగులు చేయడమే కాకుండా 7 వికెట్లు కూడా పడగొట్టింది. అలాగే సీనియర్ టీ20 ట్రోఫీలో మధ్యప్రదేశ్ తరపున 207 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిలో పడింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించగల సామర్థ్యం ఉండటంతో ఆమె భారత మహిళా జట్టులోనూ త్వరలోనే చోటు దక్కించుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com